
సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 12 మార్చి 2025

పేజీలు 8



DSC గైడెన్స్



టెన్త్ పరీక్షల ప్రత్యేకం

# 10 కి 10 సాధించండి...!

DSC

బయాలజీ ★ జాగ్రఫీ

APPSC/TGPSC

విద్యాదృక్పథాలు ★ పాలిటి



కరెంట్ అఫైర్స్

ప్రజ్ఞ సంచిక కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి



వీక్లీ రౌండప్

స్కూల్ అసిస్టెంట్ & ఎస్.జి.టి

# పాఠ్యపుస్తకాలను ఎలా ప్రిపేర్ కావాలి?


DSC గైడెన్స్

**స్కూల్ అసిస్టెంట్ ఎగ్జాం అయినా, ఎస్.జి.టి. అయినా సబ్జెక్ట్‌కి వచ్చేటప్పటికి కేవలం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన టెక్స్ట్ పుస్తకాలను మాత్రమే చదవాల్సి ఉంది. ఒకరకంగా ఎస్.జి.టి.కి అయినా, స్కూల్ అసిస్టెంట్‌కి అయినా సిలబస్ ఎక్కువ. అలానే ఆ మేరకు పోస్టులు కూడా ఎక్కువే కదా. అయితే సబ్జెక్ట్ చదివేటపుడు విషయాన్ని గ్రహించి విశ్లేషించుకొని జీర్ణం చేసుకోవాల్సి ఉంది. అలాగని టెక్స్ట్ బుక్‌లోనిదంతా చదువవలసిన అవసరం లేదు.**

ఉదాహరణకు స్కూల్ అసిస్టెంట్ ప్రిపరేషన్ కొరకు ఎనిమిదో తరగతి హిస్టరీ టెక్స్ట్ బుక్ గనుక తీసుకుంటే ఆరవ చాప్టర్ ఇలా ఉన్నది. **"చేనేత కార్మికులు, ఇనుము శుద్ధి చేసేవారు, కర్మాగార యజమానులు".** సాధారణంగా ఈ టాపిక్ కొంత రఫ్‌గా అనిపిస్తుంది. అయినప్పటికీ మనం ఒకసారి ఈ టాపిక్ అంతా చదవాలి. చదివి, అసలు ఈ టాపిక్‌లో ఏ విషయము చెపుతున్నారో అవగాహనకు రావాలి. దానిని గమనిస్తే

ఎ. ప్రాచీన భారతీయ ఘనమయిన వస్త్రాల అల్లిక గురించి, అగ్గిపెట్టెలో పట్టే చీరలను నేసిన మన వస్త్రకారుల వైభోగాన్ని వర్ణిస్తూనే ఇంగ్లాండ్‌లో సంభవించిన పారిశ్రామిక విప్లవం వల్ల మన చేనేత కారులు ఏ విధంగా దెబ్బతిన్నది కూడా ఈ టాపిక్‌లో విస్తృతంగా చర్చించారు. అంతేకాదు, రెండో దశలో మన దేశంలో ఏర్పాటుచేసిన జనపనార పరిశ్రమలు మరియు వాటి ప్రాధాన్యాన్ని వివరంగా వివరించారు. ఇది అర్థం చేసుకోవాలి.

బి. ఇక ఈ టాపిక్‌లో చర్చించిన రెండో అంశం మన ప్రాచీన సంప్రదాయ ఇనుము ఉక్కు పోత పరిశ్రమలు. వాటికున్న అంతర్జాతీయ మార్కెట్. ఉదాహరణకు మైసూర్ కొలిమిలో కాలిన కత్తులు. వాటిని వాడి నాలుగు మైసూర్ యుద్ధాలు చేసిన టిప్పుసుల్తాన్. ఇది ఎంతగానంటే మైసూర్ యుద్ధాల్లో టిప్పుసుల్తాన్ వాడిన కత్తులు పై పరిశోధకులకు విద్యుదయస్కాంతకర్త మైఖెల్ ఫారడే మైసూర్ వచ్చి నాలుగు నెలలు ఉన్నాడంటే మన ఇనుము-ఉక్కు పోతపోసి చేసిన ఖడ్గాలకు ఎంత ప్రాధాన్యం ఉందో, దానిని యూరోపియన్‌లు ఎంతగా గుర్తించారో అర్థం అవుతుంది. పారిశ్రామిక విప్లవం వలన దెబ్బతిన్న మన సంప్రదాయ ఉక్కుపరిశ్రమ తదనంతరం మళ్ళీ మనం పుంజుకొని టాటా ఐరన్ & స్టీల్ కంపెనీని ఏర్పాటు చేసుకోవడం (టిస్కో), దీనిద్వారా ఇనుము-ఉక్కు రంగాలలో స్వయం సమృద్ధి చెందటానికి ప్రయత్నం చేసిన వైనంను గుర్తించాలి. మొదటి ప్రపంచయుద్ధంలో ఇంగ్లాండ్, ఇండియాలో



రైల్వేలైన్‌లు వేయడానికి టిస్కోకి భాగస్వామ్యం కల్పించడం, అంతేకాదు, మొదటి ప్రపంచయుద్ధంలో యుద్ధ సైనికుల కవచాలను మన టిస్కో తయారుచేసే నైపుణ్యాన్ని మనం పొందటం లాంటి అంశాలను మీరు ప్రిపరేషన్ చేసుకునేటప్పుడు విశ్లేషించుకోవాలి.

**ఇప్పుడు ఈ టాపిక్‌లోని 'కీ' పాయింట్లను చూద్దాం.**

1. బ్రిటన్‌ను ప్రపంచ కర్మాగారం అంటారు. అలానే ఇండియాలో జంషెడ్‌పూర్‌ని ఉక్కునగరం అంటారు.
2. మన ప్రాచీనమయిన వస్త్రాలను మస్లిన్ అంటారు. మెసూల్ (ఇరాక్) లోని అరబ్ వర్తకులు మన మస్లిన్ అంటే మక్కువ చూపేవారు.
3. చింట్జ్ వస్త్రాలు అనగా రంగురంగుల చిన్న పూల డిజైన్‌ల వస్త్రం, 'బాందన్నా' అనగా తలకు లేదా మెడకు ధరించే ముదురురంగు కండువ, ఇక కేరళ నుండి ఎగుమతి అయిన వస్త్రాలను కాలికో అని పిలిచేవారు.
4. 1764లో జాన్ కె స్పిన్నింగ్ జెన్నీని కనుగొన్నాడు. 1768లో ఆర్క్ రైట్ ఆవిరియంత్ర ఆవిష్కరణ, నూలు వస్త్రాలు నేయడంలో నూతన ఆవిష్కరణకు దారితీసింది.
5. తంతి నేత కార్మికులు గా బెంగాల్‌లో పిలువ బడితే, జులాహ లేదా మోమిన్ నేత కార్మికులు అని ఉత్తర భారత దేశంలో పిలువబడినారు. ఇక సాలెవారు, కైకోలర్‌లు, దేవాంగులు అని నేత కార్మికులు దక్షిణాదిన పిలువబడినారు.
6. రంగు వస్త్రాలకు రంగుల అద్దకం చేసే వ్యక్తిని రంగ్రేజ్ అంటారు. ఇక చిపిగార్స్ అనగా ముద్రణ పని చేసే నేతవారు.
7. షోలాపూర్, దక్షిణాది మధురై నగరాలు నూతన నేత కేంద్రాలుగా ప్రసిద్ధి చెందాయి.
8. భారత జాతీయోద్యమంలో ఖాదీ జాతీయతకు చిహ్నంగా నిలిచింది. చరఖా భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. ఈ చరఖాను 1931లో భారతజాతీయ కాంగ్రెస్ ఆమోదించిన త్రివర్ణపతాకం మధ్యలో ఉంచారు.
9. మైసూర్ పులి టిప్పుసుల్తాన్ కత్తిని వూడ్జు అనే కర్బన ఉక్కుతో తయారుచేసారు. దీనిపై పరిశోధనకు మైఖెల్ ఫారడే మైసూరు వచ్చి నాలుగు వర్షాలు పరిశోధనలు జరిపారు. ప్రస్తుతం టిప్పు సుల్తాన్ కత్తి లండన్ మ్యూజియంలో ఉన్నది.
10. జంషెడ్ జి టాటా ఛత్తీస్‌ఘడ్‌లోని దట్టమయిన అడవిలో ఇనుపధాతువుల కొరకు పరిశోధనలు చేస్తూ రాజౌరి క్షేత్రానికి చేరుకున్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ ఖనిజ సంపద ఇక్కడ ఉన్నది.
    ఈ ఇనుప ఖనిజాన్ని అగారియాలు మోసుకొని అడవి బయటకు తెచ్చేవారు. అంతేకాదు అగారియాలు భిలాయ్ ఉక్కు పరిశ్రమకు సరఫరా చేయబడే ఇనుప ఖనిజాలను కనుగొనటంలో కీలకపాత్ర పోషించారు.
11. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సువర్ణరేఖ నది ఒడ్డున కల రాజౌరీ అటవీ ప్రాంతాన్ని తొలగించి అక్కడ ఒక పారిశ్రామిక పట్టణాన్ని నిర్మించారు. అదే ఇండియాలోని జంషెడ్‌పూర్. జంషెడ్జీ టాటా పేరిట జంషెడ్‌పూర్ అయింది. ఇక్కడనే 1912లో టిస్కోని ఏర్పాటు చేసారు.

ఇవి 'కీ' పాయింట్లు. ముందు మీరు చదవబోయే పాఠాన్ని ముందుగా కూలంకుషంగా చదివి సారాన్ని గ్రహించాలి. అనంతరం అందులోని 'కీ' పాయింట్లను గుర్తించాలి. మీరు చదివినది సారం అనుకుంటే 'కీ' పాయింట్లు బిట్లు అనుకోవాలి. ఈ విధంగా ప్రతి టాపిక్‌ని చదివితే పరీక్ష రాసే వరకు గుర్తుంటాయి. అంతేకాదు, మీకు జాబ్ వస్తే కలకాలం ఇవేగా విద్యార్థులకు బోధించాల్సినవి. కనుక రాత్రి, పగలు కష్టపడి చదవండి. విజయం మీ కొరకు వేచి ఉంది.



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



| నది | జన్మస్థలం | పొడవు |
|---|---|---|
| సింధూ | కైలాసగిరి కొండల్లోని (టిబెట్) మానససరోవర్ | 2885 కి.మీ. |
| గంగా | భగీరథ మరియు అలకనంద - దేవ ప్రయాగ (ఉత్తరఖండ్) | 2525 కి.మీ. |
| బ్రహ్మపుత్ర | టిబెట్ లోని కైలాసగిరి కొండల్లో 'షమ్‌యంగ్ ధమ్' | 2900 కి.మీ. |
| గోదావరి | మహారాష్ట్రలోని నాసిక్ సమీపంలోని త్రయంబక్‌లోని 'భౌలే' సరస్సు | 1465 కి.మీ. |
| కృష్ణా | మహారాష్ట్రలోని మహాబలేశ్వర్‌లోని నీటిబుడగ | 1440 కి.మీ. |
| తుంగభద్ర | కర్ణాటకలోని వరాహగిరి కొండలు | 531 కి.మీ. |
| పెన్నానది | కర్ణాటకలోని నంది దుర్గ కొండలు | 597 కి.మీ. |
| కావేరి | కర్ణాటకలోని బ్రహ్మగిరి కొండల్లో తలైకావేరి | 805 కి.మీ. |
| మహానది | ఛత్తీస్‌ఘడ్‌లోని దండకారణ్యంలోని సిహావా | 858కి.మీ. |
| నర్మదా | మధ్యప్రదేశ్‌లోని వింధ్యా సాత్పూరా పర్వతాలలోని అమర్‌కంటక్ | 1312 కి.మీ. |
| తపతి | మధ్యప్రదేశ్‌లోని సాత్పూరా కొండల్లో గల ముల్తాయి | 724 కి.మీ. |
| జీలం | పీర్ పంజల్‌లోని వెరినాగ్ వద్ద | 725 కి.మీ. |
| చీనాబ్ | బారాలాప్చాల కనుమ వద్ద | 1180 కి.మీ. |
| రావి | కుల్లు కొండలలోని (హిమాచల్‌ప్రదేశ్) రోహితంగ్ కనుమ వద్ద | 720 కి.మీ. |
| బియాస్ | హిమాచల్ ప్రదేశ్‌లోని రోహితంగ్ కనుమ వద్ద గల బియాస్ కుంజ్ | 460కి.మీ. |
| సట్లెజ్ | మానససరోవర్‌లోని రాకాసి సరస్సు | 1400 కి.మీ. |
| యమునా | ఉత్తరాఖండ్‌లోని బందర్‌పూంచ్‌లోని యమునోత్రి హిమానీనదం | 1376 కి.మీ. |
| సోన్ | మధ్యప్రదేశ్‌లోని అమర్‌కంటక్ పీఠభూమి | 784 కి.మీ. |
| హుగ్లీ | ఫరక్కా వద్ద గంగా నుండి విడిపోయిన కుడివైపు శాఖ | 260 కి.మీ. |
| దామోదర్ | చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని (జార్ఖండ్) పలిమావు కొండలలో | 540 కి.మీ. |
| చంబల్ | మాళ్వా పీఠభూమిలోని మౌ వద్దగల సింగార్ చౌరి నుండి (మధ్యప్రదేశ్) | 960 కి.మీ. |
| బరాక్ | మణిపురి కొండలలోని జప్వా శిఖరం వద్ద | 902 కి.మీ. |
| సియోనాథ్ | ఛత్తీస్‌ఘడ్‌లోని పానబరాస్ కొండలు | 345 కి.మీ. |
| సబర్మతి | ఆరావళి పర్వతాలలో ఉదయ్‌పూర్ జిల్లాలోని మేవార్ వద్ద గల దేబార్ సరస్సు | 371 కి.మీ. |
| భరత్‌పూజ | కేరళలోని అన్నామై కొండలు | 251 కి.మీ. |
| పెరియార్ | పశ్చిమ కనుమల్లోని శివిరి శిఖరం వద్ద | 228 కి.మీ. |
| పంపా/పంబా | కేరళలోని పులాబిమలై కొండలు | 177 కి.మీ. |
| వంశధారా | తూర్పు కనుమల్లో తౌముల్ రాంపూర్ (ఒడిశాలోని కలహండి) | 254 కి.మీ. |
| నాగావళి | ఒడిశాలోని తౌముల్ రాంపూర్ (కలహారీ) | 256 కి.మీ. |
| బ్రాహ్మణి | సౌత్ కోయిల్ నది మరియు సంఖ్ నదుల కలయిక | 480 కి.మీ. |
| సువర్ణరేఖ | చోటానాగ్ పూర్ పీఠభూమి (రాంఛీ/నగ్రీ/పిస్కో) | 395 కి.మీ. |





పాదం సుధాకర్ ఫ్యాకల్టీ, హైదరాబాద్.

ఏపీపీఎస్సీ
Dy.EO మెయిన్స్
పేపర్- 3

# విద్యా దృక్పథాలు

## Practice Questions

**1. ఐక్యరాజ్యసమితి ఆమోదించిన బాలల హక్కుల ఒడంబడికలో ఎన్ని ప్రకరణలు ఉన్నాయి?**
1. 52 2. 53 3. 54 4. 55

**2. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశంలోని తొలిసారిగా నాన్ డి టెన్షన్ పద్ధతిని ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టింది?**
1. 1970 3. 1971
2. 1972 4. 1973

**3. అనిబిసెంట్1907 లో పూర్వ ప్రాథమిక పాఠశాలను ఎక్కడ స్థాపించారు?**
1. బెంగళూరు 2. కలకత్తా
3. మద్రాస్ 4. బొంబాయి

**4. క్రింది వాటిలో ప్రాథమిక విద్యా సమస్య కానిది?**
1. పాఠశాలల కొరత
2. శిశు జనాభా పెరుగుదల
3. సౌకర్యాల కొరత
4. ప్రభుత్వ విధానాలు

**5. 1973 వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన సమితి.**
1. జాతీయ విద్యా మండలి
3. రాష్ట్ర విద్యా పరిశోధన మండలి
2. జాతీయ ఉపాధ్యాయ విద్యాసమతి
4. ప్రాంతీయ విద్యా పరిశోధన మండలి

**6. ప్రతి పాఠశాలలో వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఏస్థాయిలో వర్క్‌షాప్ శిక్షణను ఇవ్వాలి?**
1. ఎగువ మాధ్యమిక స్థాయి
2. దిగువ మాధ్యమిక స్థాయి
3. మధ్యమాధ్యమిక స్థాయి
4. పై వాటిలో ఏది కాదు

**7. 1992 లో ఎవరి అభివృద్ధికి జాతీయ విద్యా విధానాన్ని ప్రారంభించారు?**
1. ఉపాధ్యాయ విద్య అభివృద్ధి
2. విద్యార్థి విద్యాభివృద్ధి
3. నియత విద్య అభివృద్ధి
4. అనియత విద్యాభివృద్ధి

**8. భారతదేశంలోస్వాతంత్ర్యం పొందే నాటికి విశ్వవిద్యాలయాల సంఖ్య?**
1. 19 2. 20 3. 21 4. 22

**9. బాలల హక్కుల పరిరక్షణలో ఈ క్రింది వారిలో ఎవరు ప్రధాన పాత్ర పోషించగలరు?**
1. తల్లిదండ్రులు 2. రాజకీయ నాయకులు
3. ఉపాధ్యాయులు 4. పై వారందరూ

**10. కొఠారి కమిషన్ ఏ విద్యా విధానం పరిశీలించి పని అనుభవాన్ని సిఫారసు చేసింది?**
1. ఇంగ్లాండ్ విద్యా విధానం
2. భారత విద్యా విధానం
3. సోవియట్ విద్యా విధానం
4. అమెరికా విద్యా విధానం

**11. 1984 సం" లో class** ( computer literacy and studies in school ) **అనే పథకం ప్రారంభించినది ఎవరు?**
1. రాష్ట్ర ప్రభుత్వం 2. కేంద్ర ప్రభుత్వం
3. విద్యాహక్కు చట్టం ద్వారా 4. పైవన్నియు

**12. అంతర్జాతీయ జనాభా అధ్యయన సంస్థను ఏ నగరంలో స్థాపించారు?**
1. లండన్ 2. మనిలా
3. ముంబయి 4. అమెరికా

**13. జిల్లా విద్యా శిక్షణ సంస్థల్లో ఎన్ని భాగాలు ఉంటాయి?**
1. 8 2. 7 3. 6 4. 5

**14. దేశంలో 1985 వ సంవత్సరంలో ఏర్పాటు చేయ బడిన అతిపెద్ద సార్వత్రిక విశ్వవిద్యాలయం ఏది?**
1. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
2. ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం
3. ఉస్మానియా సార్వత్రిక విశ్వవిద్యాలయం
4. పైవేవీ కావు

**15. భారత్‌లో అంధుల పాఠశాలను ఏర్పాటు చేసిన సంవత్సరం?**
1. 1887 2. 1787
3. 1878 4. 1778

**16. మానవులు, జీవులు నివసించే జీవ భౌతిక వ్యవస్థయే పర్యావరణాన్ని తెలియజేసినది?**
1. ఐక్యరాజ్యసమితి 2. UNDP
3. UNSECO 4. IMF

**17. సమాజం అనగా సమాజంలోని సభ్యులైన మనుస్యుల మధ్య ఉండే సామాజిక సంబంధాలఅల్లిక "అని పేర్కొన్న వ్యక్తి?**
1. అలీవిన్గుడ్ 2. బ్రౌనెల్
3. మకైవర్ 4. గెసెల్

**18. కేంద్రపాలిత ప్రాంతం యొక్క విద్యా బాధ్యత కేంద్రానిది అని చెప్పిన ఆర్టికల్?**
1. ఆర్టికల్40 2. ఆర్టికల్ 250
3. ఆర్టికల్239 4. ఆర్టికల్351

**19. సాక్షర భారత్ -2009 దేనికి ప్రాధాన్యత ఇస్తుంది?**
1. స్త్రీ విద్య కోసం ప్రత్యేక శ్రద్ధతో కూడిన వయోజన అక్షరాస్యత
2. అందరికీ విద్య 3. నిర్బంధ విద్య
4. ప్రత్యేక పిల్లలకు విద్య

**20. భారతదేశంలో ప్రపంచీకరణ మొదలైన సంవత్సరం?**
1. 1991 2. 1992
3. 1993 4. 1994

**21. ప్రాథమికవిద్యలో ప్రధాన అవరోధంగా హార్టార్ కమిటీ (1929) దేనిని గుర్తించింది?**
1. వృర్థత-నిలుపుదల
2. తాగునీరుసౌకర్యంలేకపోవడం
3. మురుగుదొడ్లకొరత
4. పాఠశాలభవనాలకొరత

**22. విద్య అనేది వర్ధమానం కోసం, భవిష్యత్తు కోసం చేసే పెట్టుబడి అని పేర్కొంది?**
1. భారత రాజ్యాంగం
2. జాతీయ విద్యా విధానం (1986)
3. కొఠారి కమిషన్
4. NCF-2005

**23. భారత ప్రభుత్వం ఏ సంవత్సరంలో శిశు సంరక్షణ మరియు విద్యపై జాతీయ విధానాన్ని (ECCE) ఆమోదించింది?**
1. 2009 2. 2013
3. 2018 4. 2016

**24. క్రింది వాటిని జతపరచండి?**

| కార్యక్రమం | లక్ష్య స్థాయి |
|---|---|
| 1. నిష్ఠ 1.0 | A. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి |
| 2. నిష్ఠ 2.0 | B. ఎలిమెంటరీ |
| 3. నిష్ఠ 3.0 | C. సెకండరీ |


1. 1. B 2. C 3. A
2. 1.C 2. B 3. A
3. 1. A 2. B 3. C
4. 1.B 2. C 3. A

**25. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ సంఘమునకు (** NCPCR **) మొదటి చైర్పర్సన్?**
1. శాంతా సిన్హా 2. అరుంధతి రాయ్
3. సింధుతాయ్సప్ కల్ 4. రుచిర గుప్తా

**26. విశ్వ మానవ హక్కుల ప్రకటనలోని ప్రకరణల సంఖ్య?**
1. 28 3. 30 2. 29 4. 31

**27. ఈశాన్య రాష్ట్రాలైన, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, మిజోరం, మణిపూర్, నాగాలాండ్, సిక్కిం, మరియు త్రిపుర రాష్ట్రాల విద్యా అవసరాలు తీర్చడానికి ఏర్పాటుచేసిన ఒక నూతన ప్రాంతీయ విద్యాసంస్థ?**
1. RIE- ఇటానగర్ 2. RIE- గౌహతి
3. RIE- షిల్లాంగ్ 4. RIE- గాంగ్‌టక్

**28. భారతదేశంలో సాధారణ పాఠశాల భావన ప్రతిపాదించబడిన రిపోర్ట్?**
1. సెకండరీ విద్యా కమిషన్ రిపోర్ట్ (1952-53)
2. కొఠారి కమిషన్ రిపోర్ట్ 1964-66
3. విశ్వవిద్యాలయ విద్యా కమిషన్ రిపోర్ట్ 1948-49
4. బేసిక్ విద్యా విధాన రిపోర్ట్ 1937



**29. అలీఘర్‌లో మహ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ కళాశాలను స్థాపించిన సంవత్సరం?**
1. 1865 2. 1875
3. 1885 4. 1895

**30. ఈ క్రింది తెలిపిన వాటిలో ప్రోగ్రెస్ రిపోర్టు విధులలో అనుచితమైనది? ఏది**
1. పాఠ్య ప్రణాళికలో, సహ పాఠ్య కార్యక్రమాలలో పిల్లలు పురోగతి గురించి వారి తల్లిదండ్రులు తెలుసుకొనుటకు సహాయపడుతుంది. తద్వారా వారి పిల్లలను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలను తీసుకోవడానికి వీలు కల్పిస్తుంది.
2. పాఠశాలకి ఇంటికి మధ్య వారధి వలె పిల్లల పురోగతిలో ఒక ముఖ్య పాత్ర వహిస్తుంది
3. నిరంతరం కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులను సంతోష పెట్టాలనుకునే సహజ కోరిక ఉన్న పిల్లల మీద ప్రభావం చూపిస్తుంది.
4. ఇతర విద్యార్థుల ఫలితాలను పరీక్షించి, వారి ఫలితాలను తమ పిల్లల ఫలితాలతో సరిపోల్చడానికి ఇది ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు సహాయపడుతుంది.

**31. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలను మెరుగుపరచడానికి పాఠశాల విద్యా శాఖ వారు జూన్ 2018 లో ప్రారంభించిన ప్రచారాన్ని ఇలా పిలుస్తారు?**
1. బడికి వస్తా 2. మన ఊరు మనబడి
3. బడి పిలుస్తుంది 4. బడికి పోదాం

**32. జాతీయ విద్యా ప్రణాళిక చట్రం-2005 (NCF-2005 ) ప్రకారం అంచనా వేయటానికి సంబంధించి ఈ క్రింది వానిలో సరైనది కానిది ఏది. గుర్తించండి.?**
1. పూర్వ ప్రాథమిక స్థాయి, I మరియు II ప్రాథమిక స్థాయి తరగతులలో విద్యార్జనను పిల్లల కార్యక్రమాలను వివిధ రంగాలకు సంబంధించిన గుణాత్మక అంచనా వేయడానికి.
2. ప్రాథమిక స్థాయిలో III నుండి VIII తరగతులలో వివిధ రకాల పద్ధతులు అవి మౌఖిక పరీక్ష రాత పరీక్ష మరియు పరిశీలన వంటివి చేర్చబడ్డాయి.
3. సెకండరీ, హయ్యర్ సెకండరీ IX నుండి XII తరగతులలో విద్యా ప్రణాళికలు అంచనా వేయడం జ్ఞానధార పరీక్షలు, ప్రాజెక్టు నివేదికలతో పాటు స్వీయ అంచనాల ద్వారా జరుగును
4. ఒకటో తరగతి నుండి విద్యార్థులు చాలా వరకు ఎన్నో అంశాలను చదవగలిగే మానసిక సంసిద్ధతతో ఉంటారు కాబట్టి వారికి ప్రతి మూడు నెలలకు వారు చదివిన అంశాల ఆధారంగా పరీక్ష గదిలో కొద్ది గంటలు ప్రశ్నలకు సమాధానాలు రాయగలరు.

**33. ఎక్కువమంది గల తరగతులలో బోధనా నాణ్యతకు తీవ్ర నష్టం చేకూరుతుంది, రద్దీగా ఉన్న తరగతి గదిలో సృజనాత్మకతకు ప్రాముఖ్యత లోపిస్తుంది అని హెచ్చరించినది?**
1. సెకండరీ విద్యా కమిషన్
2. కొఠారి కమిషన్ 3. హంటర్ కమిషన్
4. జాతీయ విద్యా విధానం 1986

**34. ఎలిమెంటరీ విద్య పూర్తయ్యే వరకు ఏ శిశువు ఎటువంటి బోర్డు పరీక్షల్లో ఉత్తీర్ణులు అవ్వాల్సిన అవసరం లేదు. మరియు ఎలిమెంటరీ విద్య పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి ఒక సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. అనే నిబంధన ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009లో ఈ అధ్యయనానికి చెందినది?**
1. అధ్యాయం V- విద్యా ప్రణాళిక మరియు ఎలిమెంటరీ విద్యా పూర్తి చేయడం
2. అధ్యాయం VI- బాలల హక్కుల పరిరక్షణ
3. అధ్యాయం IV- పాఠశాల మరియు ఉపాధ్యాయుల బాధ్యతలు
4. అధ్యాయం II- ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు

**35. ప్రాచీన భారతీయ విద్యా విధానం దీనిపై దృష్టి సారించింది?**
A) నైతికత B) శారీరక
C) ఆధ్యాత్మికత D) బౌద్ధిక
సరైన సమాధానం ఎంచుకోండి.
1. A, B, C మాత్రమే
2. A, C, D మాత్రమే
3. A, B, C, D మాత్రమే
4. B, C, D మాత్రమే

**36. కరిక్యులం నందు NPE (1986) సూచించిన పది మౌలిక రంగాలలో పేర్కొనబడని అంశం?**
1. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుట
2. లింగ సమానత్వం
3. వృత్తిపరమైన ప్రవర్తన నియమవళిని ప్రోత్సహించుట
4. చిన్న కుటుంబం భావన

**జవాబులు :**
1)3, 2)2, 3)3, 4)4, 5)1, 6)2, 7)1, 8)1, 9)3, 10)3, 11)4, 12)3, 13)2, 14)4, 15)1, 16)1, 17)3, 18)3, 19)1, 20)1, 21)1, 22)2, 23)2, 24)4, 25)1, 26)3, 27)3, 28)2, 29)2, 30)4, 31)2, 32)4,

N.Jagadeesh,
Content Writer
V. J. Study Circle



టెన్త్ పరీక్షల ప్రత్యేకం

# 10కి 10 సాధించండి..!

**10వ తరగతి అనేది విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన దశ. పదవ తరగతిలో విద్యార్థి సాధించిన మార్కులు ఉన్నత విద్యతో పాటు ఉద్యోగావకాశాలలో కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈనెల 17వ తేదీ నుంచీ తెలంగాణాలో ఈనెల 21వ తేదీ నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమౌతున్నాయి. ఈనేపథ్యంలో 10వ తరగతి విద్యార్థులకు 100% మార్కుల సాధన కోసం నిపుణులు అందిస్తున్న సూచనలు .......**

**100% మార్కుల కోసం మ్యాథ్స్ టిప్స్**

- వందకు వంద మార్కులు నమ్మకంగా పొందగలిగే సబ్జెక్టు మ్యాథ్స్. విద్యార్థి జీవితంలో ఉన్నత విద్యలో సైతం మ్యాథ్స్ కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే చిన్నతనంలో మ్యాథ్స్‌పై పట్టు సాధిస్తే భవిష్యత్తు బంగారుమయం అవుతుంది. ప్రతి అంశం కాన్సెప్ట్‌ను ముందుగా నేర్చుకుని తరువాత లెక్కలను ఎక్కువ సార్లు సాధన చేయాలి.
- సూత్రాలు, సిద్ధాంతాలు, పద్ధతుల కోసం ఒక రిజిష్టరు పెట్టుకోవాలి.ఎక్కువసార్లు సాధన (ప్రాక్టీస్) చేయాలి.
- సులభమైన సమస్యలు ముందు సాధించాలి.
- గడచిన సంవత్సరం ప్రశ్నాపత్రాలను బాగా సాధించి, ఏ టాపిక్ నుండి ఎక్కువ సమస్యలు వస్తున్నాయో గుర్తించాలి.

**ఫిజికల్ సైన్స్**

- పి.యస్.లో పాఠాలను అధ్యయనం చేసేటపుడే నిజ జీవిత అంశాలతో అన్వయం చేసుకుంటూ చదివితే బాగా గుర్తుంటాయి. పరీక్షల్లో సైతం సులభంగా రాయవచ్చు.
- పటాలను బాగా ప్రాక్టీసు చేయాలి.రసాయన శాస్త్రంలో సమీకరణాలను గుర్తుంచుకోవాలి.
- నూటికి 95 మార్కుల కంటే ఎక్కువ రావాలంటే టెక్స్ట్ బుక్ కూలంకషంగా చదవడం, నోట్సు తయారు చేసుకొని పకడ్బందీ ప్రణాళికతో చదవటం తప్పనిసరి.
- పరీక్షలలో మంచి దస్తూరికి ప్రాధాన్యం ఉంటుంది.
- మార్జిన్‌ను ఎడమప్రక్కన ప్రశ్న నెంబరు, కుడిప్రక్కన పాయింట్ నెంబరు రాస్తే బాగుంటుంది.

**బయాలజీ**

- ప్రశ్నాపత్రం జాగ్రత్తగా ఒకటికి రెండుసార్లు చదవాలి. కంగారుగా చదవకూడదు. ప్రశాంతంగా ఉండాలి. చదివేటప్పుడు,ఆ ప్రశ్నకి రాయాల్సిన జవాబుని కన్ఫమ్ చేసుకున్నాక వ్రాయాలి.
- ప్రశ్నలు, అన్నీ ఆన్సర్ చేయాలంటే తప్పనిసరిగా టెక్స్ట్ బుక్ చదవాలి.
- ప్రతి లెసన్‌లో ఉన్నటువంటి ఎక్స్‌పరిమెంటల్ ప్రశ్నలు, డయాగ్రమ్ బేస్డ్ ప్రశ్నలు తప్పనిసరిగా నేర్చు కోవాలి. సులభంగా పాస్ అవడానికి అవకాశం ఉంటుంది.
- డయాగ్రమ్స్ నీట్‌గా వేయాలి. వాటికి భాగాలు కరక్ట్‌గా లేబుల్ చేయాలి. ఎప్పుడయితే డయాగ్రమ్ కరక్ట్‌గా ఉంటుందో, దానికి సంబంధించిన మాటర్‌ని సరిగ్గా చూడకుండానే మార్క్ పడే అవకాశం ఉంది.
- కొన్ని లెసన్స్‌లో ఉండే "ప్రికాషనరీ క్వశ్చన్స్, శ్లోగన్స్, ప్రశ్నలు అడగటం" అనేవి లేకుండా ప్రశ్నాపత్రం ఉండదు. కాబట్టి వీటిలో ఏమీ వదలకుండా చదవాలి.
- పట్టికలో కొంత సమాచారం ఇచ్చి వాటిని ఆధారంగా చేసుకొని ప్రశ్నలు వస్తున్నాయి. ఇలాంటి వాటివలన మార్కులు సులభంగా వస్తాయి. ఎందుకంటే వాటి జవాబులు అక్కడే ఉంటాయి. కాబట్టి కన్ఫ్యూజ్ అవకుండా ఒకటికి రెండుసార్లు వాటిని చదివి జవాబు రాయాలి.
- టెక్స్ట్‌బుక్‌లో తెలిపిన సైంటిస్టులు, వారి ఇన్వెన్షన్స్ మరియు డిస్కవరీలు చూసుకోవాలి.



**English**

- vocabulary, comprehension, one word substitute, parts of speech, direct and indirect speech, active voice-passive voice, pharasal verbs, letter writing, unknown passage మొదలైన అంశాలపై దృష్టి సారించాలి.
- పాఠం చివరలో ఉండే ప్రశ్నలపై దృష్టి సారించాలి. ఆపాఠం సారాంశాన్ని క్లుప్తంగా సొంతమాటలలో రాసుకోవాలి.
- ఆంగ్ల సాహిత్యంలోని అన్ని అధ్యాయాలు, ఆంగ్ల వ్యాకరణం మరియు పఠన గ్రహణ విభాగాలను కవర్ చేసే వివరణాత్మక అధ్యయన ప్రణాళికను రూపొందించండి.
- మీ పదజాల నైపుణ్యాలను పెంచుకోవడానికి, ఇంగ్లీష్ వార్తాపత్రికలు, మ్యాగజైన్‌లు, భాగులు మొదలైన వాటిని చదవడానికి ప్రయత్నించండి.

**తెలుగు**

- తెలుగును మాతృ భాషేకదా అని తేలికగా తీసుకోవద్దు. పద్య,గద్య భాగాలతో పాటు వ్యాకరణం పై శ్రద్ధ వహించటం ద్వారా తెలుగులో పూర్తి మార్కులు సాధించవచ్చు.
- పద్యాలు, ప్రతిపదార్థాలు నేర్చుకోవాలి. కంఠస్థ పద్యాలు నేర్చుకోవాలి.
- అపరిచిత పద్యాలు – అర్థవంతంగా చదవాలి.
- కవి పరిచయాలు, పద్యభాగం కలిగిన పాఠాల నుండి నేర్చుకోవాలి. ప్రక్రియలు గద్యభాగం కలిగిన పాఠాల నుండి నేర్చుకోవాలి.
- ఉపవాచకంలోని పాత్ర స్వభావాలు నేర్చుకోవాలి.
- లేఖ, కరపత్రం, సంభాషణ, ప్రశ్నావళి పట్ల అవగాహన కలిగివుండాలి.

వ్యాకరణాంశాలు అన్నీ పాఠ్యాంశాలకు సంబంధించినవి, పాఠ్య పుస్తకం చివర ఉన్న అంశాలు నేర్చుకోవాలి. (అలంకారము, గణవిభజన, అర్థాలు, పర్యాయపదాలు, ప్రకృతి-వికృతులు, సంధులు, సమాసాలు, జాతీయాలు గుర్తించడం,ఆధునిక వచనం, వాక్యాల భేదాలు)

- ప్రశ్నాపత్రాన్ని బాగా చదివిన తర్వాతే రాయడం ప్రారంభించాలి.ప్రశ్న నెంబరు తప్పక వేయాలి.
- బాగా తెలిసిన జవాబును ముందుగా ప్రారంభించాలి.
- చేతి వ్రాత చక్కగా ఉండే విధంగా చూసుకోవాలి. అక్షరదోషాలు లేకుండా జాగ్రత్త పడాలి.

**హిందీ**

- టెక్స్ట్ బుక్ రీడింగ్‌ను తప్పనిసరిగా చేయాలి.
- టెక్స్ట్ బుక్‌లో లెసన్స్ చివర ఉన్న వ్యాకరణాంశాలను (భాషా కీ బాత్) బాగా సాధన చేయాలి.
- ఏదైనా సమాధానం తెలియని ప్రశ్నకు ఒకటికి రెండు సార్లు మళ్ళీ ప్రశ్నను చదివి సమాధానం వ్రాయటానికి ప్రయత్నించాలి, అంతేగాని ఆ ప్రశ్నకు సమాధానం తెలియలేదని ఆందోళన చెందకూడదు.
- సారాంశ్ వ్రాసేటపుడు కవి పరిచయ్ తప్పని సరిగా వ్రాయాలి.వ్యాసం (నిబంధ్) వ్రాసేటపుడు సైడ్ హెడ్డింగ్స్ ను తప్పనిసరిగా పెట్టాలి.
- వ్యాకరణాంశాలను దోషాలు లేకుండా వ్రాయాలి.
- కవి పరిచయ్ వ్రాసేటపుడు 'కవి కా నామ్, కాల్, రచనాయే, విశేషతా'ను తప్పనిసరిగా నేర్చుకొని సాధన చేయాలి.
- ఉపవాచకం ప్రశ్నలను తప్పని సరిగా చదవాలి.
- 'పత్ర్ లేఖన్' వ్రాసేటపుడు స్థాన్, దినాంక్, సంబోధన్, పతా'ను తప్పని సరిగా రాయాలి.
- 'తత్సమ్, తద్భవ్, ముహావరా,సమాస్, క్రియా విశేషణ్'లను బాగా నేర్చుకొని సమాధానాలు ప్రశ్నలోనే ఉంటాయి కాబట్టి జాగ్రత్తగా గమనించి పెట్టాలి.

**సాంఘికశాస్త్రం**

- సాంఘికశాస్త్రంలో స్లోగన్స్ లేదా నినాదాలతో కూడిన ప్రశ్నలు, ఫుల్‌ఫామ్స్ లేదా అబ్రివియేషన్స్ సంబంధించిన ప్రశ్నలు బాగా చదవాలి.
- ఒకమార్కు ప్రశ్నకు రెండు పాయింట్స్, రెండు మార్కుల ప్రశ్నకు 4 పాయింట్స్, నాలుగు మార్కుల ప్రశ్నలకు 6 నుండి 8 పాయింట్స్, ఎనిమిది మార్కుల ప్రశ్నలకు 10 నుండి 12 పాయింట్స్ రాయాలి.
- జవాబులను పాయింట్స్ వారీగా వ్రాస్తే మంచి మార్కులు వస్తాయి.
- మ్యాప్ పాయింట్ ద్వారా 11 నుండి 12 మార్కులు సాధించవచ్చు.
- సమకాలీన అంశాలతో కూడిన ప్రశ్నలను బాగా చదవాలి. ఉదాహరణకు జనాభా, పర్యావరణం, గ్లోబల్ వార్మింగ్ మొ॥వి.

## 10వ తరగతి విద్యార్థులకు నిపుణులు అందిస్తున్న సూచనలు

- పదవ తరగతి పరీక్షల టైం టేబుల్‌ను పరిశీలించి వివిధ సబ్జెక్టులకు సొంత స్టడీప్లాన్ తయారు చేసుకోండి. ప్రణాళికా బద్ధంగా ప్రిపేర్ కండి.
- ప్రతి రోజు రాత్రిపూట 10 గంటల దాక చదవండి. తెల్లవారు ఝామున 4.30 లకు నిద్ర లేవండి.
- పరీక్ష ముందు రివిజన్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వండి. ఈ సమయంలో కొత్త అంశాల జోలికి వెళ్లకండి.
- మీకు ఎదురయ్యే అన్ని సందేహాలను ఉపాధ్యాయులతో మాట్లాడి నివృత్తి చేసుకోండి.
- విద్యార్థులు హాల్ టికెట్లో పేరు, పుట్టిన తేదీ, ఫోటో తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించుకోవాలి, ఏదైనా తప్పు ఉంటే మీ స్కూలు హెడ్మాస్టర్ గారి ద్వారా సరి చేయించుకోవాలి.
- పరీక్షల సమయంలో సాత్విక ఆహారం తీసుకోవాలి. మసాలాలను, మాంసాహారాన్ని సాధ్యమైనంత వరకు మానివేయాలి.
- పరీక్షలకు ముందురోజు పరీక్ష కేంద్రాన్ని ఒకసారి సందర్శించండి. తద్వారా పరీక్ష రోజు పరిసరాలు అలవాటౌతాయి.
- పరీక్ష ముందురోజు రాత్రి తగినంత (6 గంటలు) నిద్ర పోవాలి.
- పరీక్ష కేంద్రానికి కనీసం అరగంట ముందుగా చేరుకోవాలి.
- ప్రశాంతంగా పరీక్ష హాలు లోకి చిరునవ్వుతో వెళ్ళండి.
- ఉపాధ్యాయులు (Invigilators) చెప్పే సూచనలు గమనించండి.
- జవాబు పత్రం ఇవ్వగానే దానికి మార్జిన్లు కొట్టండి.
- ప్రశ్నాపత్రం తీసుకున్న వెంటనే జవాబులు రాయకుండా ప్రశ్నాపత్రాన్ని బాగా చదవాలి.
- బాగా వచ్చిన ప్రశ్నలు ముందుగా రాయండి.
- తప్పులు,కొట్టివేతలు లేకుండా రాయండి.
- జవాబులు రాసేటప్పుడు, ప్రశ్న నెంబరు, సెక్షన్ రాయండి.
- జవాబు అవ్వగానే గీత కొట్టండి.
- ముందు అన్ని తెలిసిన ప్రశ్నలు తప్పులు లేకుండా రాయండి.
- చివరకు, తెలియని ప్రశ్నలు, ఛాయస్ ట్రై చేయండి.
- జవాబులను పాయింట్స్ వారీగా రాస్తే మంచి మార్కులు వస్తాయి.
- పేపర్లో సమాధానాలను చక్కని దస్తూరి తో రాయాలి ప్రశ్నపూర్తిగా చదివిన తర్వాతే సమాధానం రాయాలి. జవాబులలో ముఖ్యాంశాలను హైలైట్ చేయండి.
- చక్కని దస్తూరితో మొదటి నుండి చివరి వరకు ఒకే రకంగా రాయాలి. పరీక్ష రాయడం పూర్తి అయిన తరువాత మళ్ళీ ఒకసారి సరిచూసుకోవాలి.
- గుర్తు రాకపోతే చిరునవ్వుతో మూడుసార్లు ఊపిరి పూర్తిగా పీల్చుకొని వదలండి స్ట్రెస్ మొత్తం వెళ్ళిపోతుంది మర్చిపోయిన విషయాలు గుర్తొస్తాయి.
- చివరి 15 నిముషాలు రాసిన పేపర్ ని ఒకసారి పరిశీలించండి.
- జరిగిన పరీక్షలలో ఏవైనా ప్రశ్న తెలియక రాయలేక పోయినా, పొరబాటున ఏదైనా తప్పు రాసినా దానినే పట్టుకుని వేళ్లాడకండి. స్నేహితులతో దీని గురించి అసలు మాట్లాడకండి. తరువాత రాయవలసిన పరీక్ష పై దృష్టి సారించండి.
- పరీక్ష ముగిసిన తరువాత నేరుగా ఇంటికి వెళ్లి లంచ్ చేసి, ఒక గంట నిద్రించండి. తరువాత రాయవలసిన పరీక్ష రెండు గంటల వ్యవధిలో మధ్య మధ్య లో 15 నిముషాలు గ్యాప్ ఇస్తూ చదవండి.
- బుద్ధిమంతులుగా ఉండండి. కాపీ అనే ఆలోచన మనసులోకి రానీయకండి.
- ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే అంతిమ విజయం మీదే .

# AP/TG TET, DSC స్పెషల్ బయాలజి




## నియంత్రణ - సమన్వయ వ్యవస్థ

**1. ఆమ్నిస్ సెల్యులాడ్ సెల్యులే అనగా**
1. ప్రతి కణం విభజన చెందుతుంది.
2. ప్రతి కణం పిల్ల కణాలను ఏర్పరుస్తుంది.
3. ప్రతికణం అంతకు ముందున్న కణం నుండి ఏర్పడుతుంది.
4. ప్రతికణం తరువాతి తరం కణాలను మరియు సంఖ్యను నిర్ణయిస్తుంది.

**2. ఒక జాతి జీవులలోని క్రోమోజోమ్‌లు సంఖ్య ఎన్ని తరాలు మారినా నిర్ధిష్టంగా, ఒకే విధంగా ఉండుటకు తోడ్పడే కణవిభజన రకం?**
1. సమ విభజన
2. క్షయకరణ విభజన
3. సమ విభజన, క్షయకరణ విభజన
4. యస్-దశ

**3. ఏ రకమయిన కణ విభజనలో కణం ఎన్నిసార్లు విభజన చెందినప్పటికీ క్రోమోజోమ్‌ల సంఖ్య స్థిరంగా ఉంటుంది?**
1. సమ విభజన
2. క్షయకరణ విభజన
3. సమవిభజన, క్షయకరణ విభజన
4. క్షయకరణ విభజన-1

**4. కణచక్రంలోని దశలు వరుసగా ?**
1. M → $G_1$ → S → $G_2$
2. $G_1$ → $G_2$ → M → S
3. S → M → $G_1$ → $G_2$
4. $G_1$ → S → $G_2$ → M

**5. మైటస్ అనగా?**
1. రంగురంగుల నిర్మాణాలు
2. సన్నని దారాలు
3. దళసరి దారాలు
4. కడ్డీ వంటి నిర్మాణాలు

**6. క్రింది వాటిలో విభజన చెందని కణాలు ?**
ఎ. గుండె కణాలు
బి. రక్తకణాలు
సి. ఎముక మజ్జ కణాలు
డి. మెదడు కణాలు
1. ఎ,బి,సి 2. ఎ,బి,డి
3. ఎ,డి 4. ఎ,సి,డి


**7. కణచక్రంలో ఎమ్ దశకు, యస్ దశకు మధ్య ఉన్న దశ?**
1. $G_1$ 2. $G_2$
3. $G_1$, $G_2$ 4. $G_0$

**8. సరైన వాటితో జతపరుచుము.**
1. థియోడార్ బావెరి — ఎ. ఒక జాతి జీవులలోని క్రోమోజోములు సంఖ్య ఎన్ని తరాలు మారినా నిర్ధిష్టంగా ఒకే విధంగా ఉంటుంది.
2. ఆగస్ట్ వీస్‌మాన్ — బి. కణవిభజన సమయంలో కణ కేంద్రకంలో దారపుపోగుల వంటి నిర్మాణాలు నిలువుగా చీలుతాయి.
3. విల్ హెల్మ్ లేక్స్ — సి. ప్రతి క్రోమోజోమ్ అనువంశికతకు కారణమైన జన్యువులను కలిగి ఉంటుంది.
4. వల్టర్ ఫ్లెమింగ్ — డి. క్షయకరణ విభజనకు సంబంధించిన సమాచారాన్ని నిర్ధారించారు.
1. డి,సి,బి,ఎ 2. డి,సి,ఎ,బి
3. డి,ఎ,సి,బి 4. డి,బి,సి,ఎ

**9. కణవిభజనకు అవసరమయ్యే వివిధ పదార్థాల ఉత్పత్తి జరిగే దశ?**
1. ప్రథమ దశ 2. మధ్యదశ
3. అంత్యదశ 4. అంతర్దశ

**10. కణవిభజన మొక్క ఏ దశలో సాధారణ సూక్ష్మదర్శిని క్రింద కనిపించని క్రోమోజోమ్‌లను గుర్తించారు?**
1. ప్రథమదశ 2. చలనదశ

**Types of Cell Division**




3. అంత్యదశ 4. అంతర్దశ

**11. ఒక కణం ఐదుసార్లు సమవిభజన చెందితే ఎన్ని పిల్ల కణాలు ఏర్పడుతాయి?**
1. 10 2. 20
3. 16 4. 32

**12. కణవిభజనలోని దశలు సరైన క్రమములో గుర్తించుము.**
ఎ. అంత్యదశ
బి. చలనదశ
సి. మధ్యదశ
డి. ప్రథమదశ
ఇ. అంతర్దశ
ఎఫ్. సైటోకైనసిస్
1. డి,సి,బి,ఎ,ఇ,ఎఫ్
2. డి,బి,సి,ఎ,ఇ,ఎఫ్
3. ఇ,డి,సి,బి,ఎఫ్,ఎ
4. ఇ,డి,సి,బి,ఎ,ఎఫ్

**13. సరైన వాటితో జతపరుచుము.**
1. అనువంశిక సూత్రాల పునఃపరిశీలన — ఎ. రాబర్ట్ రెమెక్
2. ఆమ్నిస్ సెల్యులాడ్ సెల్యులే సిద్ధాంత ప్రతిపాదన — బి. ఆగస్ట్ వీస్‌మన్
3. పిండకణాలపై పరిశోధన — సి. గ్రెగర్ మెండల్
4. ఎన్నిసార్లు కణవిభజన జరిగినప్పటికీ క్రోమోజోమ్‌ల సంఖ్య స్థిరంగా ఉంటుంది. — డి. విర్చోవ్
1. బి,డి,ఎ,సి 2. బి,ఎ,డి,సి
3. సి,డి,ఎ,బి 4. సి,డి,బి,ఎ

**14. శుక్రకణాల నాశినులు (స్పెర్మిసైడ్స్)ను ఎవరు ఉపయోగిస్తారు?**
1. పురుషులు 2. స్త్రీలు
3. పురుషులు, స్త్రీలు 4. వృద్ధులు

**15. ART ను విస్తరించుము.**
1. యాంటీ రివర్స్ వైరస్ థిరపీ
2. యాంటీ రివర్స్ వైరస్ టెక్నిక్
3. యాంటీ రెట్రోవైరల్ టెక్నిక్
4. యాంటి రెట్రోవైరల్ థెరపీ

**16. క్రింది వాటిలో ఏ సాధనాలు గర్భనిరోధకంగాను మరియు లైంగిక అంటువ్యాధుల నివారకంగాను పనిచేస్తాయి?**
ఎ. కండోమ్
బి. కాపర్-టి
సి. సి-లూప్
డి. దయాఫ్రం
1. ఎ,సి 2. ఎ,బి
3. బి,సి 4. ఎ,డి

**17. STD ను విస్తరించుము?**
1. సీజనల్లీ ట్రాన్సిమిటెడ్ డిసీజెస్ ( Seasonally Transmited Diseases)
2. సీజనల్లీ టఫ్ డిసీజెస్ ( Seasonally Tough Diseases)
3. సెక్స్యువల్లీ సివియర్ డిసీజెస్ ( Sexually Severe Diseases)
4. సెక్స్యువల్లీ ట్రాన్స్‌మిటెడ్ డిసీజెస్ ( Sexually Transmitted Diseases)

**18. గనేరియా, సిఫిలిస్ వ్యాధులకు కారణమయ్యే సూక్ష్మ జీవులు**
1. వైరస్ 2. బాక్టీరియా
3. శిలీంద్రాలు 4. ప్రోటోజోవా

**19. పిండకోశం కలిగి ఉండునది?**
1. 7 కేంద్రకాలు, 7 కణాలు
2. కేంద్రకాలు, 8 కణాలు
3. 8 కణాలు, 7 కేంద్రకాలు
4. 8 కేంద్రకాలు, 7 కణాలు

**20. ASHA ని విస్తరించుము?**
1. Accredited Social Health Activist
2. Accredited Social Healthy Activity
3. Accredited Social Hormone Activity
4. Accredited Society Health Activist

**21. పుష్పంలోని పిండకోశంలో ఉండే కణాలు?**
1. స్థూల సిద్ధబీజకణాలు
2. సూక్ష్మ సిద్ధబీజకణాలు
3. స్థూల, సూక్ష్మ సిద్ధబీజకణాలు
4. పురుషబీజ కణాలు

**22. నాభిరజ్జువును ఏర్పరిచేది?**
1. పరాయువు, ఉల్బపు ముడతలు
2. సోనసంచి, ఉల్బపు ముడతలు
3. పరాయువు, అళిందం ముడతలు
4. సోనసంచి, పరాయి ముడతలు

**23. ఎండోమెట్రియం అను పొర ఉండే చోటు?**
1. ఫెలోపియన్ నాళం 2. స్త్రీ బీజ కోశం
3. గర్భాశయం 4. యోని

**24. శుక్రకణాలు తాత్కాలికంగా నిల్వ ఉండే చోటు?**
1. స్కలన నాళం 2. శుక్రనాళిక
3. శుక్రోత్పాదక నాళిక 4. ఎపిడిడమిస్

**25. పిండకణాలు, తల్లికణాలు కలిసి ఏర్పరిచేవి?**
1. నాభిరజ్జువు 2. పరాయువు
3. అళిందము 4. జరాయువు

**26. స్కలననాళమును ఏర్పరిచేది?**
1. శుక్రనాళిక, శుక్ర గ్రాహిక
2. శుక్రనాళిక, శుక్రవాహిక
3. శుక్రవాహిక, శుక్రగ్రాహిక
4. శుక్రనాళిక, ఎపిడిడమిస్

**27 ట్యూబెక్టమీలో కత్తిరించే భాగం?**
1. అండకోశం 2. గర్భాశయం
3. అండవాహిక 4. అండగ్రాహిక

**28. ఈ గ్రంథుల స్రావం ప్రసేకపు గోడలలోని ఆమ్లత్వాన్ని తటస్థీకరించడానికి, శుక్రకణాలు తేలికా జారీ అవడానికి అవసరమయ్యే నునుపు ద్రవాన్ని కలుగజేస్తాయి?**
1. శుక్రగ్రాహికలు
2. పౌరుషగ్రంథి
3. కౌపర్ గ్రంథులు
4. పౌరుషగ్రంథి, కాపర్ గ్రంథి

**29. వేసక్టమీలో కత్తిరించే భాగం?**
1. శుక్రనాళిక 2. ఎపిడిడమిస్
3. శుక్రగ్రాహిక 4. శుక్రవాహిక

**30. మొక్కల్లో ప్రథమ, ద్వితీయ ఫలదీకరణం వలన ఏర్పడేవి వరుసగా?**
1. అంకురచ్ఛదవ, సంయుక్తబీజం
2. విత్తనం, అంకుచ్ఛదం
3. సంయుక్తబీజం, అంకురచ్ఛదం
4. అండము, అంకురచ్ఛదం

**జవాబులు :**
1)4, 2)1, 3)4, 4)3, 5)4, 6)4, 7)4, 8)4, 9)1, 10)4, 11)2, 12)2, 13)4, 14)3, 15)3, 16)2, 17)4, 18)1, 19)4, 20)1, 21)1, 22)4, 23)3, 24)2, 25)1, 26)4, 27)3, 28)2, 29)3, 30)2

D.SaiSree Reddy
Content Writer



## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

2025 ROUND UP january

(గత సంచిక తరువాయి.....)

**44.ప్రపంచ హిందీ దినోత్సవం 2025 యొక్క థీమ్ ఏమిటి?**
1. హిందీ: విశ్వ ఔర్ భారతీయ సంస్కృతి
2. హిందీని ప్రజల అభిప్రాయంలో భాగంగా చేయడం
3. ఏ గ్లోబల్ వాయిస్ ఆఫ్ యూనిటీ అండ్ కల్చరల్ ప్రైడ్
4. హిందీ - ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నుండి సాంప్రదాయ జ్ఞానం

**45.ఐరన్ లోపాన్ని అంచనా వేయడానికి అనీమియా ఫోన్ టెక్నాలజీని ఏ సంస్థ అభివృద్ధి చేసింది?**
1. లాఫ్‌బరో విశ్వవిద్యాలయం, ఇంగ్లాండ్
2. కార్నెల్ విశ్వవిద్యాలయం, యునైటెడ్ స్టేట్స్
3. బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, భారతదేశం
4. డ్యూక్ విశ్వవిద్యాలయం, యునైటెడ్ స్టేట్స్

**46 .భారతదేశంలో మరియు విదేశాల్లోని పరిశోధకులకు జీనోమ్ డేటాను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రారంభించిన పోర్టల్ పేరు ఏమిటి?**
1. ఇండియన్ బయోలాజికల్ డేటా సెంటర్ (IBDC) పోర్టల్
2. ఇండియన్ జెనోమిక్ రిపోజిటరీ (IGC)పోర్టల్
3. జీనోమ్ యాక్సెస్ పోర్టల్
4. లైఫ్ స్కెన్స్ డేటా బ్యాంక్

**47.జోసెఫ్ ఔన్ ఏ దేశ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు?**
1. ఒమన్ 2. లెబనాన్
3. ఖతార్ 4. యెమెన్

**48.పార్థ్ యోజన (పోలీస్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ హునార్)ను ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?**
1. ఉత్తర ప్రదేశ్ 2. జార్కండ్
3. మధ్యప్రదేశ్? 4. బీహార్

**49.వరల్డ్ ఎకనామిక్ సిట్యుయేషన్ అండ్ ప్రాస్పెక్ట్స్ 2025 నివేదికను ఏ సంస్థ విడుదల చేసింది?**
1. ఐక్యరాజ్యసమితి (UN)
2. ప్రపంచ బ్యాంకు
3. అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF)
4. ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ADB)

**50.వార్తల్లో కనిపించిన ఇబు పర్వతం ఏ దేశంలో ఉంది?**
1. ఫిలిప్పీన్స్ 2. వియత్నాం
3. మలేషియా 4. ఇండోనేషియా

**51. కామన్వెల్త్ దేశాల పార్లమెంటుల (CSPOC) స్పీకర్స్ మరియు ప్రిసైడింగ్ అధికారుల 28వ కాన్ఫరెన్స్‌ను ఏ దేశం నిర్వహిస్తోంది?**
1. భారతదేశం 2. మలేషియా
3. బంగ్లాదేశ్ 4. ఆస్ట్రేలియా

**52.ప్రాజెక్ట్ వీర్ గాథ 4.0 ఏ మంత్రిత్వ శాఖల సంయుక్త చొరవ?**
1. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ
2. రక్షణ మంత్రిత్వ శాఖ మరియు విద్యా మంత్రిత్వ శాఖ
3. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ మరియు రక్షణ మంత్రిత్వ శాఖ
4. విద్యా మంత్రిత్వ శాఖ మరియు క్రీడా మంత్రిత్వ శాఖ

**53.జాతీయ యువజన దినోత్సవాన్ని ఏ భారతీయ నాయకుడి స్మారకార్థం ప్రతి సంవత్సరం జనవరి 12న జరుపుకుంటారు?**
1. భగత్ సింగ్ 2. చంద్ర శేఖర్ ఆజాద్
3. అబ్దుల్ కలాం 4. స్వామి వివేకానంద

**54.డెసర్ట్ నేషనల్ పార్క్ ఏ నగరంలో ఉంది?**
1. పుష్కర్ 2. బికనీర్
3. జైసల్మేర్ 4. జోధ్‌పూర్


**55.నేషనల్ రివర్ ట్రాఫిక్ అండ్ నావిగేషన్ సిస్టమ్ (NRT&NS)ని ఏ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది?**
1. రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ
2. ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ
3. జల శక్తి మంత్రిత్వ శాఖ
4. రక్షణ మంత్రిత్వ శాఖ

**56. జోరాన్ మిలనోవిక్ జనవరి 2025లో ఏ దేశ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు?**
1. క్రొయేషియా 2. బల్గేరియా
3. రొమేనియా 4. బోస్నియా

**57.ఇటీవల వార్తల్లో కనిపించిన నెడుంతీవు ద్వీపం ఏ దేశంలో ఉంది?**
1. బంగ్లాదేశ్ 2. మయన్మార్
3. శ్రీలంక? 4. ఇండోనేషియా

**58. ఖో ఖో ప్రపంచ కప్ 2025కి ఏ నగరం ఆతిథ్యం ఇస్తుంది?**
1. బెంగళూరు 2. న్యూఢిల్లీ
3. హైదరాబాద్ 4. చెన్నై

**59.ఇంద్రావతి నేషనల్ పార్క్ ఏ రాష్ట్రంలో ఉంది?**
1. ఒడిషా 2. ఆంధ్రప్రదేశ్
3. జార్కండ్ 4. ఛత్తీస్‌గఢ్



**60.నెప్ట్యూన్ క్షిపణిని ఏ దేశం అభివృద్ధి చేసింది?**
1. ఉక్రెయిన్ 2. చైనా
3. ఇరాన్ 4. ఇజ్రాయెల్

**61.ఇటీవల వార్తల్లో కనిపించిన డియెగో గార్సియా ద్వీపం ఏ సముద్రంలో ఉంది?**
1. హిందూ మహాసముద్రం
2. అట్లాంటిక్ మహాసముద్రం
3. పసిఫిక్ మహాసముద్రం
4. ఆర్కిటిక్ మహాసముద్రం

**62.భారత నౌకాదళం కోసం ఇటీవల ప్రారంభించిన రెండవ బహుళ ప్రయోజన నౌక (MPV) పేరు ఏమిటి?**
1. INS ఉత్కర్ష్ 2. INS విక్రాంత్
3. INS సంగం 4. INS కరంజ్

**63.ఇటీవల రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన ప్రధాని ఇల్జా అమాడో వాజ్ ఏ దేశానికి చెందినవారు?**
1. కామెరూన్
2. సావో టోమ్ మరియు ప్రిన్సిపీ
3. చాడ్
4. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ ద కాంగో

**64.రణతంబోర్ టైగర్ రిజర్వ్ ఏ రెండు పర్వత శ్రేణుల జంక్షన్ వద్ద ఉంది?**
1. పశ్చిమ కనుమలు మరియు తూర్పు కనుమలు
2. సత్పురా మరియు వింధ్యా
3.ఆరావళి మరియు వింధ్య
4. హిమాలయాలు మరియు శివాలిక్స్

**65.నాగ్ Mk 2 క్షిపణిని ఏ సంస్థ అభివృద్ధి చేసింది?**
1. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (HAL)
2. రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (DRDO)?
3. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ISRO)
4. భారత్ డైనమిక్స్ లిమిటెడ్

**66. స్వార్మ్ డ్రోన్‌లను ఎదుర్కోవడానికి రూపొందించబడిన భారతదేశపు మొట్టమొదటి స్వదేశీ సూక్ష్మ క్షిపణి వ్యవస్థ పేరు ఏమిటి?**
1. భార్గవస్త్రం 2. అగ్ని
3. వాయు 4. సరయూ

**67.వార్తల్లో కనిపించిన పావన నది ఏ రాష్ట్రంలో ప్రవహిస్తుంది?**
1. ఒడిషా 2. తెలంగాణ
3. మహారాష్ట్ర 4. బీహార్

**68. ఫాల్కేటెడ్ బాతు ఇటీవల హర్యానాలోని ఏ రక్షిత ప్రాంతంలో కనిపించింది?**
1. నహర్ వన్యప్రాణుల అభయారణ్యం
2. భిందావాస్ వన్యప్రాణుల అభయారణ్యం
3. సుల్తాన్‌పూర్ నేషనల్ పార్క్
4. కలేసర్ నేషనల్ పార్క్

**69.శికారి దేవి వన్యప్రాణుల అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉంది?**
1. హిమాచల్ ప్రదేశ్ 2. మధ్యప్రదేశ్
3. రాజస్థాన్ 4. గుజరాత్

**70.ఎర్త్ ఎర్త్ ఎలిమెంట్స్ (REEs) పర్యావరణ అనుకూల వెలికితీత కోసం ఎలక్ట్రోకినిటిక్ మైనింగ్ (EKM)ని ఏ దేశం అభివృద్ధి చేసింది?**
1. మయన్మార్ 2. చైనా
3. జపాన్ 4. భారతదేశం

**71. ఎక్సర్‌సైజ్ డెవిల్ స్ట్రైక్‌ను ఇటీవల ఏ దేశం నిర్వహించింది?**
1. భారతదేశం 2. నేపాల్
3. చైనా 4. భూటాన్

**72.వార్తల్లో కనిపించే అట్రాక్స్ క్రిస్టెన్సేని ఏ జాతికి చెందినది?**
1. స్పైడర్ 2. కప్ప
3. పాము 4. చేప

**73.కోక్‌బోరోక్ ఏ భారతీయ రాష్ట్ర అధికారిక భాష?**
1. మేఘాలయ 2. సిక్కిం
3. నాగాలాండ్ 4. త్రిపుర

**74.సెంట్రల్ సస్పెక్ట్ రిజిస్ట్రీని ఏ సంస్థ అభివృద్ధి చేసింది?**
1. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI)
2.ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4C)
3. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (CBI)
4. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (NIA)

**75.మహిళల నేతృత్వంలోని స్టార్టప్‌లకు సాధికారత కల్పించేందుకు SHE COHORT 3.0 చొరవను ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?**
1.ఒడిషా 2.హర్యానా
3. పంజాబ్ 4. గుజరాత్

**76. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 ఇటీవల ఎక్కడ ప్రారంభించబడింది?**
1. న్యూఢిల్లీ 2. హైదరాబాద్
3. చెన్నై 4. బెంగళూరు

**76. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 ఇటీవల ఎక్కడ ప్రారంభించబడింది?**
1. న్యూఢిల్లీ 2. హైదరాబాద్
3. చెన్నై 4. బెంగళూరు

**77. వార్తల్లో కనిపించే తుంగభద్ర నది ఏ నదికి ఉపనది?**
1. గోదావరి 2. కావేరి
3. కృష్ణ 4. నర్మద

**78 .PM వానీ పథకాన్ని ఏ సంస్థ ప్రారంభించింది?**
1. టెలికమ్యూనికేషన్స్ విభాగం
2. భారత్ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్ లిమిటెడ్
3. నీతి ఆయోగ్
4. సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ

**79 . వార్తల్లో కనిపించిన సియాచిన్ గ్లేసియర్ ఏ పర్వత శ్రేణిలో ఉంది?**
1. కారకోరం రేంజ్
2. జన్స్కార్ రేంజ్ 3. పిర్ పంజాల్ శ్రేణి
4. పైవేవీ లేవు

**80. 2025 వరల్డ్ మాన్యుమెంట్స్ వాచ్ లిస్ట్‌లో భారతదేశంలోని ఏ రెండు సైట్‌లు చేర్చబడ్డాయి?**
1. మూసీ రివర్ హిస్టారిక్ బిల్డింగ్స్ మరియు భుజ్ హిస్టారిక్ వాటర్ సిస్టమ్స్
2. గేట్‌వే ఆఫ్ ఇండియా మరియు మైసూర్ ప్యాలెస్
3. ఎర్రకోట మరియు జైపూర్ నగరం
4. లోటస్ టెంపుల్ మరియు గేట్‌వే ఆఫ్ ఇండియా

**81.వార్తల్లో కనిపించిన అబ్ద్ అల్-కురి ద్వీపం ఏ సముద్రంలో ఉంది?**
1. హిందూ మహాసముద్రం
2. పసిఫిక్ మహాసముద్రం
3. అట్లాంటిక్ మహాసముద్రం
4. ఆర్కిటిక్ మహాసముద్రం

**82.'గ్లోబల్ రిస్క్ రిపోర్ట్ 2025'ని ఏ సంస్థ విడుదల చేసింది?**
1. అంతర్జాతీయ ద్రవ్య నిధి
2. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్
3. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం
4. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్

**83.ట్రాజన్ 155 mm టోవ్డ్ ఆర్టిలరీ గన్ సిస్టమ్‌ను భారతదేశం మరియు ఏ దేశం అభివృద్ధి చేసింది?**
1. రష్యా 2. ఆస్ట్రేలియా
3 ఫ్రాన్స్ 4. జపాన్

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 44)3 | 45)2 | 46)1 | 47)2 | 48)3 |
| 49)1 | 50)4 | 51)1 | 52)2 | 53)4 |
| 54)3 | 55)2 | 56)1 | 57)3 | 58)2 |
| 59)4 | 60)1 | 61)1 | 62)1 | 63)2 |
| 64)3 | 65)2 | 66)1 | 67)3 | 68)3 |
| 69)1 | 70)2 | 71)1 | 72)1 | 73)4 |
| 74)2 | 75)3 | 76)1 | 77)3 | 78)1 |
| 79)1 | 80)1 | 81)1 | 82)2 | 83)3 |

Dr. P. Harish,
Director
Perfect Academy,
Hyderabad.



# APPSC, TSPSC
## గ్రూప్-1, గ్రూప్-2, JL, DL




### పాలిటి పదజాలం

- గ్యాలప్ పోల్ :- ఎన్నికల ముందు పోలింగ్ సర్వే చెయ్యటాన్ని "గ్యాలప్ పోల్"అని అంటారు.
- కార్పెట్ బెగ్గర్ :-ఒక స్థానిక అభ్యర్థిని, స్థానికేతర అభ్యర్థి ఓడించటాన్ని"కార్పెట్ బెగ్గర్ "అని అంటారు.
- కార్పెట్ క్రాసింగ్:-అధికార పార్టీ నుండి, ప్రతిపక్ష పార్టీ సభ్యుడు పార్టీ ఫిరాయించటాన్ని " కార్పెట్ క్రాసింగ్ "అని అంటారు
- ఫ్లోర్ క్రాసింగ్:-ఒక ప్రతిపక్ష పార్టీ నుంచి మరో ప్రతిపక్ష పార్టీకి లేదా అధికార పార్టీకి సభ్యులు వలసరావటాన్ని "ఫ్లోర్ క్రాసింగ్" అని అంటారు.
- హార్స్ ట్రేడింగ్ :-సభ్యులను పెద్ద మొత్తంలో మభ్యపెట్టి అధికార పార్టీలోకి రావడానికి చేసే చర్యను"హర్స్ ట్రేడింగ్" అని అంటారు.
- అభిశంసన తీర్మానం:-50 మంది (పార్లమెంట్ సభ్యుల) మద్దతుతో నిర్దష్టంగా ఒక అంశంపై ప్రభుత్వాన్ని విమర్శించే ఉద్దేశంతో దీనిని ప్రవేశ పెట్టవచ్చు. దీన్ని ఒక మంత్రిపై గాని లేదా మొత్తం మంత్రి మండలిపై గాని ప్రవేశ పెట్టవచ్చు. ఈ తీర్మానం నెగ్గితే ప్రభుత్వం రాజీనామా చేయవలసిన అవసరం లేదు. ఇది కేవలం ప్రభుత్వం యొక్క నైతికపరమైన ఓటమి మాత్రమే.
- విశ్వాస తీర్మానం:-ప్రభుత్వానికి సభలో మెజార్టీ తగ్గినప్పుడు రాష్ట్రపతి విశ్వాసం పొందమని సూచిస్తాడు. దీనిని అధికార పార్టీ లేదా ప్రభుత్వం ప్రవేశపెడుతుంది. విశ్వాస తీర్మానాన్ని సభ తిరస్కరిస్తే ప్రభుత్వం రాజీనామా చేయాలి.
- విశ్వాస తీర్మానం విరిగిపోవడం వలన వి.పి .సింగ్ ప్రభుత్వం -1990, దేవేగౌడ ప్రభుత్వం -1997, వాజ్పేయ్ ప్రభుత్వం-1999 లలో రద్దయ్యాయి.
- మూజువాణి ఓటు:-పార్లమెంట్లో బిల్లుల ఆమోదానికి సభ అధ్యక్షులు, సభ్యుల అభిప్రాయాన్ని నోటితో గాని లేదా చేతులు పైకి ఎత్తడం ద్వారా తెలుసుకుంటారు. దీనినే "మూజువాణి ఓటు "అని అంటారు.
- గెర్రి మాండరింగ్:-ఎన్నికల ముందు నియోజక వర్గాలను తనకు అనుకూలంగా మార్చుకోవటానికి అధికార పార్టీ చేసే ప్రక్రియను"గెర్రి మాండరింగ్" అని అంటారు. ఈ ప్రక్రియ అమెరికా దేశంలో అమల్లో కలదు.
- స్నాప్ పోల్:-కారణము లేకుండా అధికార పార్టీకి అనుకూలంగా ఉన్నప్పుడు దిగువ సభలో రద్దుచేసి ఎన్నికలను నిర్వహించే ప్రక్రియను" స్నాప్ ఫోన్ "అని అంటారు.
- జెనోసైడ్:-ఒక అల్పసంఖ్యాక వర్గాన్ని భయభ్రాంతులకు గురి చేస్తూ వారిని పెద్ద మొత్తంలో తుది ముట్టించడాన్ని "జెనోసైడ్" అని అంటారు.
- జస్ సోలి :-సహజంగా పౌరసత్వం పొందడాన్ని" జస్సోలి" అని అంటారు

ఉదాహరణ:-1950 జనవరి 26 తర్వాత భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్క పౌరుడు సహజ పౌరుడే.

- జస్ సాంగ్యునిస్ :-వారసత్వం లేదా రక్తసంబంధం ద్వారా పౌరసత్వాన్ని పొందడాన్ని"జస్ సాంగ్యునిస్"అని అంటారు.
- పార్డన్ (క్షమాభిక్ష):-సుప్రీంకోర్టు విధించిన మరణశిక్షను రాష్ట్రపతి రద్దు చేయడాన్ని "పార్డన్"అని అంటారు.

ఉదాహరణ:-ఆర్టికల్ 72 రాష్ట్రపతి క్షమాభిక్షధికారాన్ని తెలుపుతుంది.

- అసీలమ్ :-అసీలమ్ అనగా రాజకీయ ఆశ్రయం. ఒక వ్యక్తి ప్రాణానికి ఒక దేశంలో ప్రమాదం ఏర్పడినప్పుడు వేరే దేశంలో ఆశ్రయం పొందటాన్నే "అసీలమ్ "అని అంటారు.




ఉదాహరణ: దలైలామా

- సెఫాలజీ :-ఎన్నికల వ్యవస్థను, ఎన్నికల ఫలితాలను మరియు ఓటర్ల ప్రవర్తనను శాస్త్రీయంగా అధ్యయనం చేయటాన్ని " సెఫాలజీ" అని అంటారు.
- రూలింగ్:-పార్లమెంట్లో సందేహం గల అంశాలపై సభ అధ్యక్షుడు ఇచ్చే ఆజ్ఞలను "రూలింగ్" అని అంటారు.
- ఆంగ్లో- ఇండియన్:-తండ్రి లేక తాత ముత్తాతలు యూరప్ దేశస్తులై ఉండి వారు భారత దేశంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని ఇక్కడి స్త్రీలనే పెండ్లాడి, సంతానం పొంది కుటుంబాలు ఏర్పరుచుకొని ఉండే వారిని "ఆంగ్లో ఇండియన్ "లుగా పిలవబడుతారు.
- క్వాసీ ఎమర్జెన్సీ :-ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్ర శాసనసభలను రద్దు చేయడం. దీనినే భారత రాజ్యాంగంలో రాష్ట్రపతి పాలన అని అంటారు.
- సీమాంతర చట్టాలు:-పార్లమెంట్ చట్టాలు దేశానికి అంతటికీ మరియు విదేశాలలో ఉన్న భారతీయులకు కూడా వర్తిస్తాయి. వీటినే "సీమాంతర శాసనాలు" అని అంటారు. రాష్ట్రాలకు సీమాంతర శాసనాలు చేసే అధికారం లేదు.
- ఈల్డింగ్ ది ఫ్లోర్ :-సభలో ఒక సభ్యున్ని మాట్లాడటం నిలిపివేయమని చెప్పి మరొక సభ్యుని మాట్లాడటానికి స్పీకర్ అనుమతించే సాంప్రదాయాన్ని "ఈల్డింగ్ ది ఫ్లోర్"అని అంటారు.
- రిసెస్ :-ప్రోరోగ్ మరియు సమన్ మధ్య కాలాన్ని" రిసెస్ " అని అంటారు. ఈ సందర్భంలో శాసనాలు అవసరముంటే భారత రాష్ట్రపతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 123 ప్రకారం ఆర్డినెన్స్ జారీ చేస్తాడు.
- సమన్:-పార్లమెంట్ సమావేశాలకు భారత రాష్ట్రపతి ఆహ్వానించడానికి" సమాన్" అని అంటారు.
- ప్రోరోగ్ :-పార్లమెంట్ శాసనసభ సమావేశాలను రాష్ట్రపతి లేదా రాష్ట్ర గవర్నర్ దీర్ఘకాలికంగా వాయిదా వేయడం లేదా ముగిసినాయని ప్రకటించే దానిని "ప్రోరోగ్"అని అంటారు.
- సైనెడై:-సభా సమావేశాలకు చాలా రోజులుగా అంతరాయం కలిగినప్పుడు సభ అధ్యక్షులు సభను నిరావధికంగా వాయిదా వేయడాన్ని" సైనడై"అని అంటారు.
- అడ్జర్న్ :-సభా అధ్యక్షుడు కోరం లేనప్పుడు లేదా సభను నిర్వహించడం కష్టంగా ఉన్నప్పుడు సభను తాత్కాలికంగా వాయిదా వేయటాన్ని "అడ్జర్న్"అని అంటారు.
- వాయిదా తీర్మానం:-అత్యంత ప్రాముఖ్యం గల అకస్మిక సంఘటనలు చర్చించటానికి 50 మంది సభ్యుల మద్దతుతో దీన్ని ప్రవేశ పెట్టవచ్చు. స్పీకర్ అనుమతిస్తే మిగతా వ్యవహారాలను వాయిదా వేసి దీనిపై చర్చ జరుగుతుంది.
- శూన్య సమయం:-ప్రశ్నోత్తరాల సమయం తర్వాత ప్రధాన అజెండా ముందుండే సమయాన్ని (12-01) శూన్య సమయం అని అంటారు. ఇందులో ముందస్తు అనుమతి లేకుండా ప్రశ్నలు అడగవచ్చు. శూన్య సమయం పై స్పీకర్ నిర్ణయమే తుది అంశంగా పాటించబడుతుంది. శూన్య సమయానికి నిర్మితకాల పరిమితి ఉండదు. 1962 సంవత్సరం నుంచి భారతదేశం స్వతహాగా దీన్ని ప్రారంభించింది.
- డిఫాక్టో సావర్నిటి :-ఇది ఫ్రెంచ్ పదం. డి అనగా అర్థం అధికారం. ఫాక్టో అనగా వాస్తవంగా అని అర్థం. వాస్తవంగా అధికారం ఎవరు చలాయిస్తారో అతనిని డిఫాక్టో సావర్నిటి అని అంటారు.

ఉదాహరణ:-భారత - ప్రధానమంత్రి ఇంగ్లాండ్ - ప్రధాని.

- డిజ్యూర్ సావర్నిటి :-ఇది ఫ్రెంచ్ పదం. డి అనగా అధికారం. జ్యూర్ అనగా న్యాయం లేదా చట్టం. చట్టం ప్రకారం అధికారం గలవారు అని అర్థం.

ఉదాహరణ :- భారత లో రాష్ట్రపతి

- బఫర్ స్టేట్:-రెండు పెద్ద రాజ్యాల మధ్య ఉండే చిన్నతటస్థ రాజ్యాన్ని" బఫర్ స్టేట్" అని అంటారు.
- డెమోగాగ్ :-ఉద్వేక్తపూరితమైన ఉపన్యాసాల ద్వారా అబద్ధాలను దుష్ప్రచారం చేసే వ్యక్తిని "డెమోగాగ్"అని అంటారు.
- డిఫాల్ట్ పవర్:-స్థానిక ప్రభుత్వాలు నిర్ణితకాలంలో వాటి విధులు నిర్వర్తించని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వమే వాటిని నిర్వహించడాన్ని" డిఫాల్ట్ పవర్" అని అంటారు.
- లేజాపేర్ :-ఇది ఫ్రెంచ్ పదం. లేజాపేర్ అనగా జోక్యం చేసుకోకు. వ్యక్తి వ్యవహారాలలో రాజ్యం జోక్యం చేసుకోకపోవడాన్నే "లేజాపేర్"అని అంటారు.
- బేగర్ :-ఏమి ఆశించకుండా బలవంతంగా పని చేయించుకోవడానికి "బేగర్ "అని అంటారు.
- కలరబుల్ లెజిస్లేచర్:-రాష్ట్ర జాబితాలోని అంశంపై పార్లమెంట్ చట్టం చేయడాన్ని "కలరబుల్ లెజిస్లేచర్"అని అంటారు.



నరేష్ జాటోత్ .
రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు.
ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
రామన్నపేట

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2025 ముఖ్యమైన అంశాలు

- అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా మార్చి 8న జరుపుకుంటారు. జాతీయ, జాతి, భాషా, సాంస్కృతిక, ఆర్థిక లేదా రాజకీయ సరిహద్దుల్లో మహిళలు సాధించిన విజయాలకు గుర్తింపు పొందిన రోజు ఇది.
- 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క థీమ్ అన్ని మహిళలు మరియు బాలికలకు: హక్కులు. సమానత్వం.సాధికారత.( For ALL Women and Girls: Rights. Equality. Empowerment.)
- మార్చి 3, 2025న, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముందు నమో యాప్ ఓపెన్ ఫోరమ్లో భారతదేశం అంతటా మహిళలు తమ స్ఫూర్తిదాయకమైన జీవిత ప్రయాణాలను పంచుకోవాలని ప్రోత్సహించారు.
- భారత రాజ్యాంగం దాని ప్రవేశిక, ప్రాథమిక హక్కులు మరియు రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలలోని నిబంధనల ద్వారా లింగ సమానత్వాన్ని హామీ ఇస్తుంది.
- ఆర్టికల్ 14 చట్టం ముందు సమానత్వాన్ని నిర్ధారిస్తుంది, ఆర్టికల్ 15 లింగం ఆధారంగా వివక్షతను నిషేధిస్తుంది.
- ఆర్టికల్ 51(ఎ)(ఇ) పౌరులు మహిళల గౌరవాన్ని కించపరిచే పద్ధతులను త్యజించమని ప్రోత్సహిస్తుంది
- ఆదేశిక సూత్రాలు, ముఖ్యంగా ఆర్టికల్ 39 మరియు 42 , సమాన జీవనోపాధి అవకాశాలు, సమాన వేతనం మరియు ప్రసూతి ఉపశమనాన్ని నొక్కి చెబుతున్నాయి..
- మహిళలపై అన్ని రకాల వివక్షత నిర్మూలనపై సమావేశం (CEDAW, 1979)
- బీజింగ్ డిక్లరేషన్ అండ్ ప్లాట్‌ఫామ్ ఫర్ యాక్షన్ (1995)
- అవినీతికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి సమావేశం (2003)
- స్థిరమైన అభివృద్ధి కోసం అజెండా 2030.

### మహిళల అభ్యున్నతికి ప్రభుత్వ పథకాలు

మహిళా సాధికారత మరియు ఆర్థిక స్వాతంత్ర్యానికి విద్య కీలకం. ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు బాలికలకు నాణ్యమైన విద్యకు సమాన ప్రవేశం ఉండేలా భారతదేశం అనేక కార్యక్రమాలను చేపట్టింది. విద్యలో లింగ సమానత్వం గణనీయంగా మెరుగుపడింది, ఇటీవలి సంవత్సరాలలో మహిళల నమోదు పురుషుల నమోదును అధిగమించింది.

- ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, 2009 పాఠశాలలు అన్ని పిల్లలకు అందుబాటులో ఉండేలా చూస్తుంది.
- బేటీ బచావో బేటీ పడావో : పిల్లల లింగ నిష్పత్తిని మెరుగుపరచడం మరియు బాలికల విద్యను ప్రోత్సహించడంపై దృష్టి పెడుతుంది.
- సమగ్ర శిక్షా అభియాన్ : పాఠశాల మౌలిక సదుపాయాలు మరియు బాలికలకు అనుకూలమైన సౌకర్యాలకు మద్దతు ఇస్తుంది.
- జాతీయ విద్యా విధానం 2020 విద్యలో లింగ సమానత్వం మరియు చేరికకు ప్రాధాన్యత ఇస్తుంది.
- ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు : గిరిజన బాలికలకు నాణ్యమైన విద్యను ప్రోత్సహించడం.
- 2017-18 నుండి స్త్రీ స్థూల నమోదు నిష్పత్తి (GER) పురుషుల GER ను అధిగమించింది.
- ఉన్నత విద్యలో మహిళల నమోదు : 2.07 కోట్లు (2021-22), ఇది మొత్తం 4.33 కోట్ల మందిలో దాదాపు 50%.
- 2014-15లో 63గా ఉన్న స్త్రీలకు 100 మంది పురుషుల అధ్యాపక నిష్పత్తి 2021-22లో 77 కి మెరుగుపడింది .
- STEMలో మహిళలు : మొత్తం STEM నమోదులో 42.57% (41.9 లక్షలు).
- విజ్ఞాన్ జ్యోతి (2020) ప్రాతినిధ్యం తక్కువగా ఉన్న ప్రాంతాలలో బాలికలకు STEM విద్యను ప్రోత్సహిస్తుంది.
- ఓవర్సీస్ ఫెలోషిప్ పథకం ప్రపంచ పరిశోధన అవకాశాలలో మహిళా శాస్త్రవేత్తలకు మద్దతు ఇస్తుంది.
- నేషనల్ డిజిటల్ లైబ్రరీ, స్వయం, మరియు స్వయం ప్రభ ఆన్‌లైన్ అభ్యాసానికి ప్రాప్యతను నిర్ధారిస్తాయి.

N.Jagadeesh
Content Writer, V. J. Study Circle

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**మార్చి 3- మార్చి 9**

- ఎలన్ మస్క్ కంపెనీ స్పేస్ఎక్స్ చేపట్టిన 8వ స్టార్‌షిప్ ప్రయోగం విఫలమైంది.
- 2008 ముంబై ఉగ్రదాడి నిందితుడు తహవుర్ రాణా తనను భారత్‌కు అప్పగించవద్దు అని పెట్టుకున్న పిటీషన్‌ను అమెరికా సుప్రీంకోర్టు కొట్టివేసింది.
- జపాన్‌కు చెందిన క్షురకురాలు షిట్స్యు హకోయిషి (108) ప్రపంచంలోనే అత్యంత వృద్ధ క్షురకురాలిగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించింది.
- నాసా శాస్త్రవేత్తలు ఇంధనం లేకుండానే అంతరిక్షంలో ప్రయాణించేందుకు నూతన 'శక్తి'ని కనుగొన్నారు.
- అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ చైనాపై 10 శాతం అదనపు సుంకాలు విధించారు.
- వాణిజ్య యుద్ధం కావాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్టుబడితే యుద్ధం చేయడానికి తాము సిద్ధమేనని చైనా ప్రకటించింది.
- రష్యా ప్రభుత్వ సంస్థ న్యూక్లియర్ కార్పొరేషన్ రోసాటామ్ అభివృద్ధి చేసిన ప్లాస్మా ఎలక్ట్రిక్ రాకెట్ ఇంజిన్ గంటకు 3,13,822 కిలోమీటర్ల వేగంతో పయనిస్తుంది.
- ఉక్రెయిన్‌కు అమెరికా సైనిక సహాయాన్ని తాత్కాలికంగా తక్షణమే నిలిపివేస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.
- భారత్- బంగ్లాదేశ్ ల మధ్య సంబంధాలు బలంగానే ఉన్నట్లు ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ పేర్కొన్నారు.
- అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో జరిగింది. 'అనోరా' ఐదు విభాగాల్లో (ఉత్తమ చిత్రం, ఉత్తమ నటి, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ స్క్రీన్ ప్లే, ఉత్తమ ఎడిటింగ్) పురస్కారాలను అందుకుంది.
- అమెరికాకు చెందిన ప్రైవేట్ అంతరిక్ష పరిశోధన సంస్థ 'ఫైర్‌ఫ్లై ఏరోస్పేస్' ప్రయోగించిన 'బ్లూ ఘోస్ట్' ల్యాండర్ చంద్రుని ఉపరితలంపై విజయవంతంగా కాలుమోపింది.
- గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్-2025 ప్రకారం, పాకిస్తాన్ ప్రపంచంలో రెండవ అతిపెద్ద తీవ్రవాద ప్రభావిత దేశంగా నిలిచింది.

## రాష్ట్రీయం

**మార్చి 3- మార్చి 9**

- ప్రముఖ రచయిత్రి తుర్లపాటి రాజేశ్వరికి కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారం లభించింది. ప్రముఖ ఒడియా రచయిత, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత గోపీనాథ్ మహంతి రచించిన 'దాడీ బుధా' అనే నవలను 'ఈతచెట్టు దేవుడు' పేరిట తెలుగులోకి అనువదించినందుకు తుర్లపాటికి ఈ పురస్కారం లభించింది.
- ప్రముఖ తెలుగు రచయిత పెనుగొండ లక్ష్మీ నారాయణ దీపిక అభ్యుదయ వ్యాస సంపుటికి గాను కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్నారు. దేశ వ్యాప్తంగా 21 భాషలకు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలు ప్రదానం చేశారు. పురస్కారంలో భాగంగా లక్ష రూపాయల నగదు, రజత పతకం ఆయనకు లభించింది.
- "మనమిత్ర" వాట్సాప్ పరిపాలనా సేవలు 200 ప్రాంతాలకు విస్తరించనున్నట్లు మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు.

**క్రీడలు**

- చెక్ రిపబ్లిక్ వేదికగా జరిగిన ప్రేగ్ మాస్టర్స్ చెస్ చాంపియన్‌షిప్‌ను భారత యువ గ్రాండ్‌మాస్టర్ అరవింద్ చిదంబరం గెలుచుకున్నాడు.
- రంజీ టోర్నీలో విదర్భ విజేతగా నిలిచింది

## జాతీయం

**మార్చి 3- మార్చి 9**

- కర్ణాటక రాజధాని బెంగళూరులోని బెంగళూరు సెంట్రల్ యూనివర్సిటీ కి మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని ఆ రాష్ట్ర సర్కారు నిర్ణయించింది.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకు బార్బడోస్ దేశం ప్రతిష్మాత్మకమైన 'ఆనరరీ ఆర్డర్ ఆఫ్ ఫ్రీడం ఆఫ్ బార్బడోస్' Honorary Order of Freedom of Barbados) పురస్కారాన్ని ప్రదానం చేసింది. కొవిడ్ మహమ్మారి సమయంలో మోదీ సమర్థ నాయకత్వం, విలువైన సహాయాన్ని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసింది. బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మోదీ తరపున విదేశాంగ సహాయ మంత్రి పబిత్రా మార్గెటిటా ఈ అవార్డును అందుకున్నారు.
- తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ డీలిమిటేషన్ వివాదంపై జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఏర్పాటుకు ఏడు రాష్ట్రాల సీఎంలను చెన్నైకు ఆహ్వానించారు. దక్షిణాదిలోని కర్ణాటక, కేరళ, ఆంధ్రా, తెలంగాణాతో పాటు పశ్చిమ బెంగాల్, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సీఎం స్టాలిన్ లేఖ రాశారు.



- గుజరాత్ జామ్‌నగర్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అంబానీకి చెందిన వన్యప్రాణుల రక్షణ, పునరావాసం, సంరక్షణ కేంద్రమైన 'వనతార'ను ప్రధాని మోదీ ప్రారంభించారు.
- కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చిని సుప్రీంకోర్టు జడ్జిగా నియమించాలని కొలీజియం సిఫారసు చేసింది.
- కేంద్ర న్యాయ శాఖ కార్యదర్శిగా అంజు రాఠీ రాణా నియమితులయ్యారు. ఈ పదవిలో నియమితురాలైన తొలి మహిళ ఆమె.
- ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన మహాసముద్రం అంటార్కిటిక్ ప్రవాహ వేగం తగ్గుతున్నదని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. వాతావరణ మార్పులే దీనికి కారణం.
- దేశంలో 6,324 డాల్ఫిన్లు ఉన్నట్టు తేలింది. కేంద్ర ప్రభుత్వం తొలిసారి నదీ ఆవాస డాల్ఫిన్లపై 'ప్రాజెక్ట్ డాల్ఫిన్' పేరుతో సర్వే నిర్వహించి, నివేదికను విడుదల చేసింది.
- మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము "నారీ శక్తి సె వికసిత్ భారత్" సమావేశాన్ని ప్రారంభించారు.
- "ధ్యానం, యోగం, ఉపవాసం అనేవి నిరోధక ఆరోగ్య సంరక్షణలో కీలక అంశాలు" అని కేంద్ర మంత్రి మాన్సుఖ్ మాండవియా చెప్పారు.
- "ఇండియా AI మిషన్" కోసం ప్రభుత్వం రూ. 10 కోట్ల బడ్జెట్ కేటాయించింది.
- "ఖేలో ఇండియా పారా గేమ్స్ 2025" మార్చి 20-27 వరకు న్యూఢిల్లీలో జరగనున్నాయి.
- భారత ఫుట్‌బాల్ జట్టుకు FIFA విండో మ్యాచ్‌ల కోసం సునీల్ ఛేత్రి తిరిగి జట్టులో చేరారు.
- ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని టీమ్ ఇండియా సొంతం చేసుకుంది. దుబాయ్ వేదికగా జరిగిన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో న్యూజిలాండ్ పై నాలుగు వికెట్ల తేడాతో టీం ఇండియా గెలిచింది. భారతజట్టు కెప్టెన్ రోహిత్ శర్మకు మాన్ ఆఫ్‌ద మ్యాచ్, న్యూజిలాండ్ ఆటగాడు రచిన్ రవీంద్రకు మాన్ ఆఫ్‌ద సిరీస్ అవార్డులు లభించాయి.










---

# విద్య, ఉద్యోగ సమాచారం



**గ్రూప్-1 మెయిన్స్ మార్కుల జాబితా**

తెలంగాణ రాష్ట్రంలో 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి నిర్వహించిన రాత పరీక్షల్లో అభ్యర్థులు పొందిన ప్రాథమిక మార్కులు విడుదల చేశారు. మార్చి 24 వరకు రీకౌంటింగ్‌కు అవకాశం కల్పించారు. అభ్యర్థులు రూ.1000 చెల్లించి రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. తొలుత టీజీపీఎస్సీ అభ్యర్థుల మార్కులను ప్రకటించింది. గ్రూప్-1 ఆరు పేపర్లలో సాధించిన మార్కులను కలిపి మెరిట్ జాబితాతో పాటు సబ్జెక్టుల వారీగా సాధించిన మార్కులను అభ్యర్థుల వ్యక్తిగత లాగిన్‌లో పొందుపరిచింది.

అభ్యర్థులు మార్కుల వివరాలు తెలుసుకోవడానికి https://www.tspsc.gov.in/ వెబ్‌సైట్ చూడొచ్చు. అభ్యంతరాలున్న వారి నుంచి రీకౌంటింగ్ ఆప్షన్లు స్వీకరించి, రీకౌంటింగ్ ప్రక్రియ ముగిశాక 1:2 నిష్పత్తిలో జాబితాను వెల్లడిస్తారు. ఆ తర్వాత సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు. రీ కౌంటింగ్‌ను వచ్చిన దరఖాస్తులను బట్టి సర్టిఫికెట్ వెరిఫికేషన్ షెడ్యూల్‌ను విడుదల చేస్తారు.

గ్రూప్-1 సహా ఇతర ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా మోసం చేసేందుకు ప్రయత్నిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని టీజీపీఎస్సీ చైర్మన్ సూచించారు. కమిషన్‌కు సైతం ఫిర్యాదు చేయవచ్చని 9966700339 నంబర్, vigilance@tspsc.gov.in ఈ-మెయిల్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

**టీఎస్ ఐసెట్ 2025 నోటిఫికేషన్**

తెలంగాణ వ్యాప్తంగా ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే టీఎస్ఐసెట్-2025 ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ విడుదల చేశారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి సహకారంతో నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే టీఎస్ ఐసెట్ 2025-26 ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ఈనెల 10న ప్రారంభమై మే 3 తో ముగుస్తుంది.



**షెడ్యూల్ వివరాలు..**

- ఈనెల 10 నుంచి మే 3 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు.
- రూ 250 రూపాయలు అపరాధ రుసుముతో మే 17 వరకు అవకాశం ఉంది.
- రూ 500 రూపాయల అపరాధ రుసుముతో మే 26 వరకు అవకాశం కలదు.
- ఆన్‌లైన్‌లో చేసిన దరఖాస్తులలో పొరపాట్లు ఉంటే మే 16 నుంచి 20 వరకు వాటిని సరిచేసుకునే అవకాశం కల్పించారు.
- ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులకు కంప్యూటర్ ఆధారిత పరీక్షను 4 షిఫ్టులలో రాష్ట్ర వ్యాప్తంగా CBT విధానంలో ఆన్‌లైన్ పరీక్ష కేంద్రాలలో జూన్ 8, 9 తేదీల్లో పరీక్ష ఉంటుంది.
- పరీక్ష సమయం ప్రతీరోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 :30 గంటలకు, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుంది.
- జూన్ 21న పరీక్ష ప్రాథమిక కీ విడుదల చేస్తారు
- జూన్ 22 నుంచి 26 వరకు ప్రాథమిక కీపై అభ్యంతరాలను స్వీకరిస్తారు.
- జులై 7న ఫలితాలను విడుదల చేస్తారు.

**10వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు**

తెలంగాణ రాష్ట్రంలోని 10వ తరగతి విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ https://bse.telangana.gov.in/ ద్వారా తమ హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తారు.

**62 స్టెనోగ్రాఫర్ గ్రేడ్-I పోస్టుల భర్తీ**

ఇంకమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ 62 స్టెనోగ్రాఫర్ గ్రేడ్-I పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి గల అభ్యర్థులు ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును 22 ఏప్రిల్ 2025 లోగా అందజేయాలి.

దరఖాస్తు ప్రారంభ తేదీ: 22 ఫిబ్రవరి 2025
దరఖాస్తు చివరి తేదీ: 22 ఏప్రిల్ 2025
అధికారిక వెబ్‌సైట్ - incometaxindia.gov.in

**650 జూనియర్ అసిస్టెంట్ మేనేజర్ ఖాళీల భర్తీ**

ఐడీబీఐ బ్యాంక్ 650 జూనియర్ అసిస్టెంట్ మేనేజర్ ఖాళీల భర్తీ (యూఆర్- 260, ఎస్సీ- 100, ఎస్టీ- 54, ఈడబ్ల్యూఎస్- 65, ఓబీసీ- 171, పీడబ్ల్యూడీ- 26)కి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులకు ఎంపికైన వారు ఏడాది వ్యవధితో పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ కోర్సు పూర్తి చేయాలి.

అర్హత: అభ్యర్థులు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేట్ డిగ్రీని పూర్తి ఉండాలి. కంప్యూటర్ నాలెడ్జ్, ప్రాంతీయ భాష పరిజ్ఞానం ఉండాలి. చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

వయోపరిమితి: మార్చి 1, 2025 నాటికి 20 - 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది.

దరఖాస్తు ఫీజు: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు రూ.250, ఇతరులు రూ.1050 చెల్లించాల్సి ఉంటుంది.

ఎంపిక ప్రక్రియ: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఉంటుంది.

ఆన్‌లైన్ దరఖాస్తులకు, ఫీజు చెల్లింపునకు చివరి తేదీ: మార్చి 12, 2025

ఆన్‌లైన్ పరీక్ష తేదీ: ఏప్రిల్ 6, 2025.